


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 88 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 07 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

కశ్మీర్‌లో అభివృద్ధిని

# ఎవ్వరూ ఆపలేరు

బ్రిటిషర్లు కూడా చేయలేని పనిని మోడీ చేసి చూపారన్న ఒమర్



చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం

ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ది చెప్పాం

పర్యాటకాన్ని దెబ్బతీసి..పేదల పొట్టకొట్టాలని పాక్ పన్నాగం

రైలువంతెన ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ వెల్లడి

శ్రీనగర్,జూన్ 6(సమయజ్యోతి):

చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుందన్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు.

# అదో దెయ్యాల రాజ్యసమితి

●బిఆర్ఎస్ కాదు..అది డిఆర్ఎస్ ●కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం ●ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత ●యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు

2 లో



బనకచర్లతో

## తెలంగాణకు అన్యాయం

ఆమోదయోగ్యం కాదంటూకేంద్రానికి లేఖలు

తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్,జూన్ 6(సమయజ్యోతి):

బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు.ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర-కై-నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ-ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ-ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు- కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ-ఎంసీలు, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

-----





## కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా

- కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి
- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పకోలే
- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి

2లో.

ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా

## కళ్లు తెరవరా

బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం

అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు

కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది

ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



2లో.

## ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా
# కళ్లు తెరవరా

సిద్దిపేట,జూన్ 6(సమయజ్యోతి):

అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు– బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ–ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు–బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. లేఖలు రాసి చేతులు దులుపుకుంటన్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టు–కొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాద్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## ఎన్నో ప్రతేకతలు ఉన్న చీనాబ్ రైలు వంతెన

### విపరీతమైన గాలులు..భకంపాలను తట్టుకునేలా నిర్మాణం
### భారత్ సహా అనేక విదేశీ కంపెనీల కలయికతో బ్రిడ్జి పూర్తి
### ఈఫిల్ టవర్ కన్నా, కుతుబు మినార్‌కన్నా అత్యంత ఎత్తు

శ్రీనగర్,జూన్6(సమయజ్యోతి):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు మార్గాన్ని ప్రారంభించారు. ఇది ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. నిర్మానం మొదలు, ఎత్తు వరకు అన్నీ ప్రత్యేకతలు దీని సొంతం. ఈ ప్రాజెక్టు కశ్మీర్ లోయను మిగతా ప్రాంతాలను అనుసంధాస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అత్యంత కీలకమైన విషయం ఏంటంటే.. కొత్త రైల్ మార్గంలో ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చ్ వంతెనను నిర్మించారు. అదే చీనాబ్ రైల్వే వంతెన. ఈ మార్గంలో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. చీనాబ్ నదికి 359 మీటర్ల ఎత్తులో దీనిని నిర్మించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన వంతెన. ఇది ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తు, ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే ఐదు రెట్లు ఎత్తుగా ఉంటుంది. ఈ వంతెన కాట్రా, శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని 3 గంటలు తగ్గించనుంది. ఇది ఉదంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్‌లో భాగం. ఈ వంతెన సలాల్ ఆనకట్ట సమీపంలో చీనాబ్ నదిపై 1,315 మీటర్ల పొడువుతో నిర్మించారు. ఈ వంతెనను తీవ్రమైన భూకంపాలు, భారీ స్థాయిలో గాలులు వీచినా తట్టుకుని నిలబడేలా నిర్మించారు. ఈ అద్భుతమైన వంతెన నిర్మాణం వెనుక చాలా కంపెనీల శ్రమ దాగి ఉంది. విపత్కర పరిస్థితుల్లో, కఠినమైన భూభాగాల్లో ఈ వంతెనను నిర్మించడానికి అంతర్జాతీయ స్థాయిలోని కంపెనీలు, భారతీయ సంస్థలు సంయుక్తంగా పనిచేశాయి. వంతెన రూపకల్పన, నిర్మాణ బాధ్యతలను వీఎస్ఎల్ ఇండియా, దక్షిణ కొరియాకు చెందిన ఆల్ట్రా కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అప్పగించారు. దీని పునాది డిజైన్ బాధ్యతను బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు అప్పగించారు. ఇక పునాది స్థిరత్వాన్ని ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్లేషించింది. ఈ వంతెనను బ్లాస్ట్ ప్రూఫ్‌గా నిర్మించడంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంసంథ కూడా భాగస్వామ్యమైంది. ఫిన్లాండ్‌కు చెందిన డబ్ల్యూఎస్పీ గ్రూప్ వయాడక్ట్, ఫౌండేషన్‌లను రూపొందించగా.. జర్మన్‌కు చెందిన లియోన్‌హార్డ్ ఆండ్రా కంపెనీ ఆర్చ్‌ను రూపొందించింది. చీనాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ చేశారు. 'జూన్ 6, జమ్మూ కశ్మీర్ ప్రజలకు నిజంగా ప్రత్యేకమైన రోజు. రూ. 46,000 కోట్ల విలువైన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడం జరుగుతుంది. ఇది ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అసాధారణ మైన నిర్మాణ శైలితో పాటు చీనాబ్ రైలు వంతెన జమ్మూ, శ్రీనగర్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. అంజి వంతెన భారతదేశంలోనే మొట్టమొదటి కేబుల్ స్టేడ్ రైలు వంతెనగా నిలుస్తుందని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఎవ్వరూ ఆపలేరు

దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు.శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ –ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు. ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది. 1,315 మీటర్ల పొడవు, 359 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ వంతెన ప్రపంచంలో ఎత్తైన ఐఫిల్ టవర్ టవర్ కంటే 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. 2002లో అటర్ బిహారీ వాజ్‌పేయి హయాంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. 23 ఏళ్ల తర్వాత ప్రధానమంత్రి మోదీ దీనిని సాకారం చేశారు. చీనాబ్ బ్రిడ్జి వంతెన ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రాధాన్యత ఉందని ఒమర్ అబ్దుల్లా పేర్కొంటూ, ఇందుకు గత నాయకులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. త్వరలోనే జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి పేరును ఈ సందర్భంగా గుర్తుచేసుకోకుంటే తాను తప్పుచేసిన వాడినవుతానని సీఎం అన్నారు. తాను 8వ తరగతిలో ఉన్నప్పుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని ఒమర్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు తన వయస్సు 55 ఏళ్లని, ఇప్పటికి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులు జాతీయ ప్రాధాన్యత కలిగినవిగా వాజ్‌పేయి హోదా ఇవ్వడం, అలాగే బడ్జెట్‌ను పెంచడం వల్లే నేడు ఇది సాకారమైందని అన్నారు.జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ స్టేషన్ నుంచి బనిహాల్ టన్నెల్, కాత్రా స్టేషన్, ఇప్పుడు చీనాబ్ బ్రిడ్జ్.. ఇలా ప్రతి కీలక ప్రాజెక్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాలుపంచుకునే అవకాశం కలగడం తన అదృష్టమని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఈ వంతెన లాగానే పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణమవు తున్నాయని చెప్పారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జి అంటే కేవలం స్టీలు, కాంక్రీట్‌తో నిర్మితమైనదే కాదని, తరతరాల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటు–ందని చెప్పారు. వికసిత్ జమ్మూకాశ్మీర్ లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తామని, జమ్మూకాశ్మీర్ ప్రజల తరఫున ప్రధానమంత్రికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నానని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అదో దెయ్యాల రాజ్యసమితి

భువనగిరి,జూన్6(సమయజ్యోతి):

పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు– అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా

హైదరాబాద్,జూన్ 6(సమయజ్యోతి):

కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ– గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ– ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె–క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమీషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు– విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాలేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.




# ఆర్బీఐ సంచలన నిర్ణయం

### కీలక వడ్డీరేట్లు మరోమారు తగ్గింపు
### - రెపోరేటును ఏకంగా
### 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు
### గృహ,వాహన రుణాలపై
### తగ్గనున్న వడ్డీలు..ఇఎంఐలు

ముంబై,జూన్6(సమయజ్యోతి):

ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా ఉంది. ఎస్‌బిఐ నివేదిక ప్రకారం 2025–26 ఆర్థిక సంవత్సరంలో రెపోరేటు– మరో 75 బేసిస్ పాయింట్ల తగ్గింపు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో రెపో రేటు– 5.0నుంచి 5.25కు చేరుకోవచ్చు. దీనివల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి వీలుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాదిలో వరుసగా ఇది మూడోసారి అని చెప్పాలి. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గించారు. తాజాగా మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించడం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శుభవార్త అనే చెప్పాలి. నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పిందనే అనుకోవాలి. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు– తగ్గించి మరింత ఊరట కల్పించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది.ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు– ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటు–తో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది. ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటు–ంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు–ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి.

# జడలపేట గ్రామసభలో జయశంకర్ బడిబాటకు విశేష స్పందన

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**



భూపాల్ పల్లి జిల్లా చిట్యాల జడలపేట ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలోభాగంగా,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి %ఖ%. వాసంతి అధ్యక్షతన గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగాఏఎపీసీ చైర్మన్ శ్రీమతి స్వప్న,అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి జయప్రద,గ్రామపంచాయతీ కార్యదర్శి బి. దేవేందర్ రెడ్డి,విఏఓ శ్రీమతి రజిత,స్వయం సహాయక బృంద సభ్యులు,గ్రామ పెద్దలు,పూర్వ విద్యార్థులు,పాఠశాల శ్రేయోభిలాషులుతదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎస్. మధు, పి. లక్ష్మి, ఎం. పావని, ఎం. లావణ్య, ఏ. శరత్ బాబు, ఎన్. లింగయ్య, వి. రజిత, కె. రఘుపతి, పిఎస్ హెచ్ఎం జహీరా బేగం, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలోపాఠశాల పరిసరాల్లో ర్యాలీ నిర్వహించడం,ప్రతిజ్ఞ చేయించడం,పాంప్లెట్ విడుదల కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి వాసంతి పాఠశాల విద్యార్థుల చొరవ, పూర్వ విద్యార్థుల సహకారం, గ్రామస్థుల భాగస్వామ్యంతో పాఠశాల ఎన్రోల్మెంట్ పెంపుపై ప్రసంగించారు. గ్రామస్తుల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

# 8న కోడెల పంపిణీ..వేములవాడ తిప్పాపూర్ గోశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



ఈ నెల 8న వేములవాడ తిప్పాపూర్ లోనిగోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముందుగా ఆ గోశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, ఆవరణను పరిశీలించారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స పై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గోశాల ఆవరణలో పాడైన, నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డి మొత్తం తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాల పాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మెడిసిన్లు అందజేయాలని ఆదేశించారు.లిక్రిటికల్ కండిషన్ లో ఐదు కోడెలులిగోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెలలో ఐదు జీవాల పరిస్థితి విషమంగా ఉందని పశు వైద్యాధికారులు తెలిపారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ %ఫ్త్రజూం://తీఘయిఖఅఖంఅతీ-ఎఅశ్రీశ్రీఫ్.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.అఅ%/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# శ్రీ నిమిషాంభ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

నిజామాబాదు జిల్లా బాల్కొండ లో 523 సంవత్సరాల నుండి కొలువై ఉన్న శ్రీ నిమిషా%శీ%భ దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలతో పాటు అమ్మవారికి అభిషేకం, అనంతరం వివిధ జిల్లాల నుండీ వచ్చిన మహిళా మణులచే ఒడి బియ్యాలు జరిగాయని ఆలయ పూజారి బి. కృష్ణ రావు జోషి తెలిపారు.పూజాల అనంతరం టోకెన్ నం (59) అదిలాబాద్ కు చెందిన పరిశరౌ తు రవి, పుష్ప,ప్రేమ్ సాయి, ప్రణయ్, సువర్ణ, శశి,అన్నదానం చేశారని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు తెలిపారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో, నిజామాబాదు, మంచిర్యాల,నాందేడ్, నిర్మల్, జగిత్యాల,అదిలాబాద్, నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్న రని అయన తెలిపారు.అలాగే జులై నెల మొదటి శుక్రవారం తేదీ 04-07-2025 టోకెన్ నం (60) భీంగల్ కు చెందిన వశిష్ఠమహా ముని గోత్రానికి చెందిన బ్రహ్మ రౌతు రాధా కిషన్, సుజాత, కుమారులు తరుణ్ కుమార్, వర్షత్,అల్లుడు పోలకొండ వామన్ వర్మ,సుకన్య, కూతురు అద్విక, కూతురు అల్లుడు పెళ్లిరోజు సందర్భంగా అన్న దానం చేస్తున్నారు. అలాగే ఆగస్ట్ నెల నుండీ అన్నదానానికి ఖాళీలు ఉన్నాయని అన్నదానం చేసే వారు వెంటనే టోకెన్ నంబర్ తీసుకొని పేర్లు మీ కుటుంబం గ్రూప్ ఫోటో పంపాలని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు.ఇంతింతై వటుడింతై అన్నట్లు 2003 నుండి 2025 వరకు ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి పనులను భక్తులచే చేయించు కుంటుంది.ఈ ఆలయంలో 2018 ఏప్రిల్ నుండి ప్రతినెల మొదటి శుక్రవారం అన్న దానం కొనసాగుతు ఉండటం విశేషం.ఆలయ అభివృద్ధి నిర్మాణాలకు ఆర్థిక సహాయం కోసం విజ్ఞ్ఞనిజమాబాద్ జిల్లా బాల్కొండ లో శ్రీ నిమిషా%శీ%భ ఆలయం దేశంలోనే నాలుగో ఆలయంగా ప్రసిద్ధి, ఇంతవరకు ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర దక్షిణ ద్వార%శీ% లేనందున భక్తుల కోరిక మేరకు వృచ్చే వైకుంఠ ఏకాదశి నాటికి ఉత్తర దక్షిణ సింహ ద్వార%శీ% నిర్మాణం చెయ్యాలని విజ్ఞప్తి చేసినందున శ్రీ నిమిషా%శీ%భ ఆలయానికి ఉత్తర దక్షిణ ద్వార%శీ% నిర్మాణానికి శ్రీ నిమిషా%శీ%భ దేవి భక్తుల నిధులను " శ్రీ నిమిషా%శీ%భ దేవి టెంపుల్ అభివృద్ధి సొసైటీ " అకౌంట్ నెంబర్ 073710011109628, %×ఖీూజజశీఎవ చీశీ. ఖదీ× చీ0 807371% బ్రాంచ్ బాల్కొండ జిల్లా నిజామాబాద్ ( తెలంగాణ )పేరున నిధులు నేరుగా బ్యాంక్ ఖాతాలో జామచేసి స్క్రీన్ షాట్ తోసహా దాతల కుటుంభంలోని పేర్లు గోత్రం వివారాలు పెడితే ఆలయంలో శాశ్వత%శీ%గా ఉత్తర దక్షిణ సింహ ద్వారాల మీద శీల ఫలకంలో పేర్లను లిఖించ బడుతుందని ఆలయ సేవకులు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు.





# ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం. అదనపు జిల్లా కలెక్టర్ శ్యామలాదేవి పిలుపు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులను నియమించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్య బోధన చేస్తూ విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందిస్తూ రాగి జావా, మధ్యాహ్న భోజనాన్ని అన్ని పాఠశాలలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుకోవాలని అదనపు జిల్లా కలెక్టర్ శ్యామలా దేవి పిలుపునిచ్చారు. శుక్రవారం తలమడుగు మండలం సుంకిడి లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు కు హాజరైన ఆమె ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కూడా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు వై .రామ్ రెడ్డి, బి. గజానన్, సుకుమార్ పెట్కూలే, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, సంజీవరెడ్డి, పి.డి నాందేవ్, సత్యనారాయణ, మహేందర్ రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ప్రైవేటుగా దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరుతూ బాల్కొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రొ.జయశంకర్ బడిబాట గ్రామసభలు ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే నాణ్యమైన విద్యతోపాటు తగిన సౌకర్యాలు అందుతాయని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ పేర్కొన్నారు. హెచ్ఎంలు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 24 కేసుల్లో నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ నిందితుడి పట్టివేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

కామారెడ్డి జిల్లాలో గత కొన్ని సం.లుగా పలు నేరాలకు పాల్పడి, 24 కేసుల్లో నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయి, పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న ఘరానా నిందితుడు బబ్లు బాలాజీ గైక్వాడ్ అలియాస్ ధన్ల బబ్లు(47)ను శుక్రవారం నిజామాబాద్ సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని, కామారెడ్డి పోలీసులకు అప్పగించారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన నిజామాబాద్ సిసిఎస్ ఏసిపి నాగేంద్ర చారి, సీ.ఐ సురేష్, సిసిఎస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.



# ఆలయ అభివృద్ధి కి సహకారం బీఆర్ఎస్ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

శుక్రవారం శేరి లింగంపల్లి నియోజకవర్గం ఎంఐజీ కాలనీ లో గల శ్రీ రామాలయం ప్రాంగణం లో శ్రీ అభయా ఆంజనేయ స్వామి వారి 27 అడుగుల విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి అనంతరం ప్రత్యేక పూజలు చేశారు శ్రీ శివ మరియు నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన వంతు సహాయం గా ఒక లక్ష పదకొండు రూపాయలు విగ్రహ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులకు అందచేశానని తెలిపారు ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు వెంకట్ రావు భాస్కర్ ముదిరాజ్ కుమార్ కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి సత్యనారాయణ యు శ్రీనివాస్ ఎస్ శ్రీనివాస్ ధనుంజయ బాబు రామ ప్రసాద్ నారాయణ జనార్ధన్ దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి !

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నా యాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవరల్ను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్దంచేయాలి. నదుల్లో ఎప్పుఊ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢిల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ది చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒంద్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్దం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

# ఆహార కల్తీ తో అనారోగ్యం




ప్రత్యేకం

ఆహార కల్తీ ప్రజల ప్రాణాలకు సంకటంగా మారింది తాజాగా ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక చికిత్సలయంలో కలుషిత ఆహారం తిని ఒకరు మృతిచెందగా సుమారు 92 మంది అస్వస్థతకు గురవడం తీవ్ర ఆందోళన గురిచేస్తుంది రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు పరమాన్నం తిన్న రోజున రోగులు అనారోగ్యం కి గురైనారని అధికారులు చెబుతున్నారు పాలతో పాటు ఇతర నాశాక పదార్థాలు వాడారనే కోనములో పరిశీలిస్తున్నారు ఆసుపత్రులకు సరఫరా చేసి ఆహార పదార్థాలు సైతం తక్కువ నాణ్యత తో కూడిన పదార్థాల వినియోగిస్తున్నారు దీంతో వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది బిర్యాని తందూరి చికెన్ పదార్థాలు కృత్రిమ రంగులు పరిమితికి మించి వాడుతున్నట్లు గతంలో తేలింది పలు పదార్థాలలో నిషేధిత టట్రా జైనని కూడా కలుపుతున్నారు సింతటిక్ తో తయారయ్యే రసాయనం నీటితో బాగా కలిసిపోతుంది వీటిని వాడితే ఆహారం ఎర్రగా కనిపిస్తుంది ఆహార భద్రత ప్రమాణాలు 2011 మార్గదర్శకాల ప్రకారం వీటిని వంటకాలు మీద నిషేధం ఉంది పరిమితికి మించి వాడితే ఆస్తమా దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెపుతూ ఉన్నారు ఫాస్ట్ ఫుడ్ కేంద్రాల్లో ఉపయోగించే వెనిగర్ లో ఆమ్లం ఉంటుంది టమాటా సాస్ కూడా అధికంగా కల్తీ అవుతుంది డబ్బాలో దొరికే అల్లం వెల్లుల్లి మిశ్రమంలో కల్తీ ఎక్కువగా జరుగుతుంది. ఓన్లీ అల్లం వెల్లుల్లి బెంజోయి కాండం పసుపు రంగు కలిపి తయారుచేసి వాటిని రెస్టారెంట్లకు సరఫరా చేస్తున్నారు దీని వినియోగము మించితే చర్మం కంటి సమస్యలకు కారణం అవుతుంది రెస్టారెంట్లు హెూటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో తందూరి చికెన్ చికెన్ 65 ఇతర వంటలు ఎర్రగా కనిపించేందుకు అందులో ఇవి కలుపుతున్నారు తద్వారా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది క్యాన్సర్ దారితీసే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు ఆహార కల్తీపై చర్యలు తూతూ మంత్రంగానే ఉంటున్నాయి నమూనాల సేకరన నుండ కల్తీల రోజు వరకు తీవ్ర జాప్యం జరుగుతుంది ఎర్రగడ్డ లాంటి ఘటనలు మరో మారు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

# పభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలి

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లా వ్యాప్తంగా జూన్ 6 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాల, బాలికలను తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆయా ఏఎన్ఎం వివోఏలు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ నూతన ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్న మెరుగైన నాణ్యమైన విద్యా బోధన, వసతులు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం వివిధ పోటీ పరీక్షలు జేఈఈ నీట్ ఎంట్రన్స్ పరీక్ష కోచింగ్ డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులు, విశాలమైన ప్లే గ్రౌండ్ మొదలగు వివరాలు తల్లిదండ్రులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల



బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట లో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు విద్య పట్ల ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని సూచించారు.పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేలా వారి తల్లిదండ్రులకు అవగాహనా కల్పించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికుల పై తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హెూటల్స్, ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువుకుంటున్నారో లేదో పరిశీలించాలని, పిల్లలు చదువుకొనని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ డిఓ శేషాద్రి, జిల్లా వైద్య అధికారి రజిత, విద్యాశాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తోంది

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో**

**జూన్ 06.**

భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం సారంగాపూర్ మండలంలోని యాకర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల భూ సమస్యలను అధికారులే ప్రత్యక్షంగా గ్రామాలకు వచ్చి స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిన తరువాత భూ రికార్డుల పరంగా ఎన్నో సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెండు దశల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులను సదస్సుల సందర్భంగా సమర్పించాలని, వాటిని అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని కలెక్టర్ వివరించారు. దరఖాస్తులన్నింటినీ రిజిస్టర్లలో నమోదు చేసి, అభ్యర్థులకు రసీదులు అందించాలని అధికారులకు సూచించారు. సదస్సులకు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్... ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారుఆ తరువాత బడిబాట కార్యక్రమం, పాఠశాల విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై చేపడుతున్న కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్ శ్రీదేవి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేకాట రాయళ్ల పట్టివేత, సెల్ ఫోన్లు, బైకులు, నగదు స్వాధీనం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆలూరు గ్రామంలో శుక్రవారం పోలీసులు, పేకాట శిబిరంపై దాడి నిర్వహించి, ఏడుగురి పేకాటరాయళ్లను పట్టుకొని, రూ.10,830 నగదు, ఐదు సెల్ ఫోన్లు, మూడు బైకులు స్వాధీన పరుచుకుని, కేసు నమోదు చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే బడి ఈడు పిల్లల్ని చేర్పించాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ



బాల్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్తర్ గల్లీ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రఖియా, ఆర్మూర్ గల్లి ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన నిర్వహించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మౌలిక సౌకర్యాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్, కరోబార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు : కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో



బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు శనివారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.

# నూతన ఎమ్మార్వో ని సన్మానించిన సోనాల మండల మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు

సమయజ్యోతి న్యూస్ జూన్ 6 బజార్ హత్నూర్ బోథ్

ఇటీవలే సోనాల మండలానికి తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినటువంటి ఇమ్రాన్ ఖురేషి ని సోనాల మండల మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్, బత్తుల రమేష్, మద్దేల మహేష్, మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించడం జరిగింది .ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ సోనాల నూతన మండల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ మండలాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు



# ఆలయ నిర్మాణానికి 5 లక్షల రూపాయల విరాళం ఎమ్మెల్యే జీఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

తాజాగా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీ సీతారామ దాసాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ భవానీ కోటి పార్థివ పంచ ముఖ లింగేశ్వర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం అందించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన తోగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి పరమేష్ యాదవ్ ఐలేష్ యాదవ్ ప్రమోద్ గౌడ్ రాజు రాజేష్ సాగర్ నరేంద్రబాబు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# నియోజక వర్గ రైతులకు అందని రైతు భరోసా- ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్

రామచంద్రాపురం



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలంలోని గ్రామాలకు మినహా మిగిలిన పటాన్ చెరు రామచంద్రాపురం అమీన్ పూర్ జిన్నారం మండలాల్లోని 48 గ్రామాల రైతులకు 2024-2025 సంవత్సరానికి సంబంధించిన రైతు భరోసా విడుదల కాలేదని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు గుమ్మడిదల మండలంలోని 6,432 మంది అన్నదాతలకు యాసంగి సీజన్‌కు సంబంధించి ఎకరానికి ఆరు వేల చొప్పున రూ.3.78 కోట్ల రైతు భరోసా మొత్తం వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయింది అయితే మిగిలిన నాలుగు మండలాల్లోని 22,103 మంది రైతులకు రూ.15.11 కోట్ల మేర రైతు భరోసా నిధులు రావాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు యాసంగి సీజన్ ముగిసి వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నా ఆ రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శు క్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతి పత్రం అందచేశారు దాంతో మంత్రి తుమ్మల స్పందిస్తూ రైతులకు రావాల్సిన రైతు భరోసా మొత్తాన్ని త్వరలోనే విడుదల చేసి సంబందిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డికి హామీ ఇచ్చారని తెలిపారు నిధుల విడుదలకు హామీ ఇచ్చిన మంత్రికి రైతుల తరపున ఎమ్మెల్సీ అంజిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు

# డివిజన్ పలు సమస్యలను పరిష్కరించండి కార్పొరేటర్ సింధూఆదర్శ్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం



భారతి నగర్ 111 డివిజన్ లో జోనల్ కమిషనర్ హేమంత్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి డెప్యూటీ కమిషనర్ సురేష్ ఇంజనీరింగ్ ఎస్ఈ శంకర్ పారిశుద్ధ్యం విభాగం అధికారులతో కలిసి శుక్రవారం కాలనీలలో విస్తృతంగా పర్యటించి డివిజన్ లో పలు సమస్యలను తెలుసుకున్నారు ఎల్ఐజీ మెయిన్ రోడ్ నుండి మ్యాక్ సొసైటీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల కనెక్షన్ మరియు ఇతర పనుల వలన గుంతలు ఏర్పడడం తో నూతన సి సి రోడ్ మంజూరు చేయాలని మ్యాక్ సొసైటీ కాలనీ కమ్యూనిటీ హాల్ పనులకు అధిక నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కోరారు మాక్స్ సొసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలం లో రోడ్డుకిరువైపులా చెత్తచెదారం పేరుకుపోయి దుర్గంధభరిత మైన వాసన వెదజల్లుతుండటం తో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా గతం లో శుభ్రం చేయించిన ఫలితం లేదని కార్పొరేటర్ తెలిపారు కనుక బెల్ యాజమాన్యం తో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని చైన్ లింక్ మెష్ ఏర్పాటు కు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ పేర్కొన్నారు ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా రోడ్ లో ఇళ్ల పైన వ్రేలాడుతున్న ఎలక్ట్రికల్ వైర్లు ఉన్న స్తంభాలను తొలిగించి నూతన స్తంభాలను వేయాలని కోరారు బిడిఎల్ మరియు ఏంఐజీ కాలనీ లలో ఓపెన్ జిమ్ పరికరాలు పలుమార్లు విజ్ఞప్తి చేసిన రిపేర్ చేయడం లేదని పటాన్చెరు సర్కిల్ కు బ్రాంచ్ ప్రూనింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరినారు అందుకు స్పందిస్తూ పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ హేమంత్ పేర్కొన్నారు వారి తో డిఈ దేవేందర్ ఏఈ ఫైజల్ మెడికల్ ఆఫీసర్ విజయ రామ్ రావు కాలనీ అధ్యక్షులు సర్కిల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నవోదయ విద్యాలయం తరగతులకు ఆటంకాలు ఉండొద్దు మరమ్మతు పనులను శరవేగంగా పూర్తి చేయాలి అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిది

, నిజామాబాద్ బ్యూరో



నిజామాబాద్ జిల్లాకు నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ ఏడాది నుండే తరగతులను నిర్వహించనున్న దృష్ట్యా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల ఆవరణలోని భవన సముదాయాలలో తాత్కాలికంగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం డైట్ కాలేజీని సందర్శించి, తరగతుల నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటులో ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో జవహర్ నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశాలు చేపట్టి తరగతులను నిర్వహించడం జరుగుతుందని, రెండు సెక్షన్లలో 80 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం పొందుతారని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం ఎంపిక చేసిన గదులను కలెక్టర్ పరిశీలించారు. తాత్కాలిక భవనాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను శరవేగంగా జరిపించాలని, నూతన విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యే నాటికి, ఈ నెల 12వ తేదీ లోపు పనులను పూర్తి చేయించాలని సూచించారు. లీకేజీలు లేకుండా మరమ్మతు పనులను నాణ్యతతో జరిపించాలని, చెత్తాచెదారం, నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించి భవన సముదాయాలను పరిశుభ్రం చేయించాలని అన్నారు. శాశ్వత భవనం అందుబాటులోకి వచ్చే వరకు జవహర్ నవోదయ విద్యాలయం డైట్ కళాశాల ప్రాంగణంలోని భవన సముదాయాల్లోనే కొనసాగనున్న నేపథ్యంలో, మరమ్మతు పనులు పక్కాగా జరిపించి అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, జవహర్ నవోదయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యోహన్నన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు ఉన్నారు.

## ఇసుక ఉచితం.. మహిళా సభ్యులకు రుణాలు ఇప్పిస్తాం

# ఇందిరమ్మ ఇండ్లు మొదలుపెట్టాలి

### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారితో త్వరితగతిన పనులు మొదలు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1413 ఇండ్లు గ్రౌండింగ్ కాగా, మిగతావి కూడా త్వరగా చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు గ్రౌండింగ్ పై ఆరా తీశారు. ఇండ్ల మార్క్ ఔట్ లో ఉత్తమ పనితీరు చూపుతున్న పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. మిగతావారు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపు ఇచ్చారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నదని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,



ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఫోటో తీసి అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి దాదాపు పది ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి ఇసుక తరలించి ఏర్పాటు చేయాలని సూచించారు. లిగ్రామాల వారిగా గ్రూపులు పెట్టాలి జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా లబ్ధిదారులతో వాట్సాప్ గ్రూపులు పెట్టాలని సూచించారు . ఆ గ్రూపుల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తెలియజేయాలని పేర్కొన్నారు. లిసెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలిలిజిల్లాలోని అన్ని సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలని డీఆర్డీఓ శేషాద్రి సూచించారు. వర్మీ కంపోస్ట్ తయారీ పై వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు వినియోగంలోకి వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని. జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఐదు గ్రామపంచాయతీల్లో కంపోర్టు షెడ్లు నిర్మించే ఏర్పాట్లు త్వరలో చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓ షర్ఫుద్దీన్, డీఎల్పీఓ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా వేసవి కబడి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం

### - క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

**నాగర్ కర్నూల్ జూన్ 6,సమయజ్యోతి**

ఘనంగా వేసవి కబడి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం

జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల మైదానంలో గత 36 రోజులుగా కబడ్డీ శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముదిరాజ్ సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం ఆధ్వర్యంలో శిక్షణ శిబిరంలో శిక్షణ పొందినటువంటి క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫిషరీ డిపార్ట్మెంట్ ఏ డీ రజిని, ఎంఈఓ బషీర్ అహ్మద్, డి వై ఎస్ ఓ సీతారాం, టీ ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం విచ్చేశారు ఫిషరీ డిపార్ట్మెంట్ ఏడి రజిని మాట్లాడుతూ తాను కూడా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో కబడ్డీ క్రీడాకారిణి అని జూనియర్ మరియు సీనియర్ విభాగాల్లో కెప్టెన్గా వ్యవహరించడం జరిగింది చెప్పారు క్రీడాకారునికి క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం మీరు ఈ చిన్న వయసులోనే శిక్షణ పొందడం చాలా గర్వకారణంగా ఉంది మీరు కూడా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి మంచి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాను అని చెప్పారు

డివైఎస్ఓ సీతారాం మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 10 శిబిరాలు నిర్వహించినట్టు తెలిపారు అందులో భాగంగా లింగాలలో కబడ్డీ శిబిరం నిర్వహించడం జరిగింది చాలా ఘనంగా టోర్నమెంట్ నిర్వహించారు సొంత ఊరికి ముఖ్యఅతిథిగా రావడం చాలా సంతోషంగా ఉంది క్రీడాకారులు క్రమం తప్పకుండా అందరూ శిబిరానికి వచ్చి విజయవంతం కావడానికి సహకరించిన కోచ్ మరియు సహాయ కోచ్ లకు అభినందిస్తూ క్రీడాకారులు గొప్ప స్థాయిలో ఉండాలని ప్రతి ఒక్క నోటిఫికేషన్ లో క్రీడా కూటలు 2% రిజర్వేషన్ అమలులో ఉంది కాబట్టి సద్వినియోగం చేసుకోవాలన్నారు

టోర్నమెంట్ నిర్వాహకులు టీ ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సలేశ్వరం మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రౌండ్లో చూసి చాలా సంతోషం అనిపించి క్రీడాకారులకు కచ్చితంగా ఒక ఎంకరేజ్మెంట్ ప్రోగ్రాం చేయాలి అని అనుకోవడం జరిగింది అందుకు కోచ్లకు అడగగా టోర్నమెంట్ నిర్వహనకు సహకరించి ఈ టోర్నమెంట్ విజయవంతం అవ్వడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు





తెలియజేశారు , బిజెపి మండల అధ్యక్షుడు నవీన్, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు కొత్త రామకృష్ణ, మాజీ వార్డ్ సభ్యులు పూజారి సుదర్శన్, అశోక్ కుమార్, శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం పిడి వసంత్ కుమార్ శిబిరం కోచ్ అబ్దుల్లా సహాయ కోచ్ లు కంప హరీష్ కుమార్, ప్యారం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మండల కమిటీ ఎన్నిక

**సమయజ్యోతి మోత్కూరు జూన్ 06**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండల కమిటీని పార్టీ పరిశీలకులు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ బిజెపి మండల కమిటీని ప్రకటించినారు. మండల ఉపాధ్యక్షులుగా రాదారపు మల్లేశం, లెల్లెల బాలనర్సయ్య, నార్సింగ్ మహేష్, గుంటి సతీష్, మండల ప్రధాన కార్యదర్శులుగా పైల్ల సతీష్, వేముల దశరథ, కార్యదర్శులుగా బంధ నరసింహ, బత్తిని సతీష్, బందారి నరేష్, సుతారపు వెంకన్న, కోశాధికారిగా కడమంచి యాదయ్య సైదులు, ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన వారిని జిల్లా కోశాధికారి గుజ్జ సోమనరస్యయ్య శుభాకాంక్షలు తెలిపి వారిని అభినందించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, భీమిడి తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఈఈ వీడ్కోలు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 06.**

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ దివ్య గార్డెన్ లో జరిగిన వి.అశోక్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్%ఈ%బి) రీటైర్మెంట్ ఫంక్షన్ కు హాజరై మాటలాడుతూ అశోక్ కుమార్ సేవలు నిర్మల్ జిల్లాలో గుర్తుండిపోయేలా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ %ఈ% బి కార్యాలయ సిబ్బంది, సివిల్ కాంట్రాక్టర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.




## కామాక్షి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్నదానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము మోయినికుంట గ్రామ శివారులో కామాక్షి ఆలయంలో ప్రతి శుక్రవారం రుద్రోజు శివకుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానము కార్యక్రమన్ని చేపట్టరు. ఇది నాలుగో శుక్రవారం అన్నారు. దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు.



## ధన్వాడ పరిసర గ్రామాల ప్రజలను కొట్టి, కేసులు పెట్టడం అమానుషం: తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

కాలుష్యాన్ని వెదజల్లే ఇథనాల్ ఫ్యాక్టరీ తమ ప్రాంతంలో పెట్టొద్దని పది నెలలుగా పోరాటం చేస్తున్న జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద దన్వాడ గ్రామ ప్రజలపై గత గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం విచక్షణ రహితంగా చితకబాది అక్రమంగా 17 సెక్షన్ల కింద కేసులు పెట్టి, 12 మంది రైతులను రిమాండ్ కు తరలించడాన్ని, పత్రిక ఎడిటర్ రెహమాన్ పై కేసు పెట్టడాన్ని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఖండించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, చెవుల మల్లేష్, ముక్క మల్లయ్య పాల్గొన్నారు.



## ఎంఈఓ ఆధ్వర్యంలో బడిబాట గ్రామ సభ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి ఆధ్వర్యంలో బడిబాట గ్రామ సభ జరిపి, బడి ఈడు పిల్లల్ని చేర్పించాలని సమావేశాన్ని నిర్వహించారు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఈవో రమేష్, సూపరింటెండెంట్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు మల్లారపు శ్రీకాంత్ రెడ్డి, ఎల్లమ్మ లక్ష్మణ్ పాల్గొన్నారు.



## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు కె.భాను శ్రీ ఎంపిక

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ నారాయణపేట జిల్లా**

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ 2025( ఎన్ఎంఎంఎస్) పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కృష్ణ మండలంలోని గుడెబల్లూరు గ్రామానికి చెందిన కలాల్ భాను శ్రీ తండ్రి కలాల్ జగదీష్ గౌడ్ ఇటీవలే ఎనిమిదవ తరగతి పూర్తి చేసి ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో మెరిట్ సాధించింది. ఈ మెరిట్ సాధించిన భాను శ్రీ కి ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేవరకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఎన్.ఎం.ఎం.ఎస్ లో అర్హత సాధించిన భానుశ్రీకి గ్రామస్తులు మరియు మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

## పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం -ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం

**న్యూఢిల్లీ,జూన్6(సమయజ్యోతి):**

వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

# పత్తి సాగుకే రైతుల మొగ్గు

## సోయాతో నష్టాలు తప్పవన్న భయం

**ఆదిలాబాద్,జూన్6(సమయజ్యోతి):**

ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు.
ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అను భవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది. అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

## ఆగ్సట్ 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ - వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,జూన్6(సమయజ్యోతి):**

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్– 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు– పరీక్ష ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది.
వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ– తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కు ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# నేను పారిపోయాను...దొంగను కాను

## నెటిజన్ల కామెంట్లపై విజయ్మాల్యా స్పందన

**లండన్,జూన్6(సమయజ్యోతి):**

బ్యాంకులకు రూ.వేల కోట్లు– ఎగవేసి విదేశాల్లో దాక్కొన్న బిలియనీర్ విజయ్ మాల్యా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యే పరిస్థితులు ఉన్నాయి కాబట్టే తాను భారత్‌ను వీడానని పేర్కొన్నారు. దొంగతనం చేయలేదని.. అసలు దొంగతనం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తాను భారత్ నుంచి పారిపోయానని.. కానీ దొంగను కానని అన్నారు. భారత్ నుంచి వెళ్లిపోయినందుకు నన్ను దేశం నుంచి పారిపోయిన వ్యక్తి అని పిలవండి. కానీ దొంగ అని ముద్ర వేయకండి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాల విషయంలో మోసం చేసినట్లు– విజయ్ మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచీ బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాను తీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తన నుంచి వసూలు చేశాయని.. అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ ఆయన ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆర్‌సిబి విజయంతో మాల్యాచేసిన పోస్ట్‌పై వివాదంచెలరేగింది. ఆయన దొంగ అంటూ వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చి ఎగవేతలను కట్టేయాలని సూచించారు. ఈ క్రమంలో మాల్యా స్పందించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే 2016లో నేను భారత్ నుంచి విదేశాలకు వెళ్లాను. కొన్ని కారణాల వల్ల తిరిగి రాలేకపోయాను. ఈ దొంగతనం అనే విషయం ఎక్కడి నుంచి వచ్చింది. భారత్‌లో న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన జీవితం ఉంటుందని హామీ ఇస్తే దేశానికి తిరిగి వచ్చే విషయం గురించి ఆలోచించేవాడిని.. కానీ ఆ విధంగా ఉండదని నాకు తెలుసని మాల్యా అన్నారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ పునర్నిర్మాణ ప్రణాళికతో తాను అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీని సంప్రదించి.. తాను సమస్యల్లో ఉన్నట్లు ఆయనకు చెప్పానని మాల్యా అన్నారు. ఈ ఆర్థిక మాంద్యంలో పని చేయలేనని.. అందుకుగాను కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ విమానాల సంఖ్యను తగ్గించాలని, ఉద్యోగులను తొల గించాలని భావిస్తున్నట్లు– తెలిపా నన్నారు. అయితే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవద్దని, బ్యాంకుల నుంచి మద్దతు లభిస్తుందని ప్రణబ్ ముఖర్జీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం పలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తాను దేశాన్ని వీడాల్సి వచ్చిందని తెలిపారు.



# మళయాళ నటుడు చాకో కారుకు ప్రమాదం

## తమిళనాట ప్రమాదంలో తండ్రి మృతి

**చెన్నై,జూన్6(సమయజ్యోతి):**

ప్రముఖ మలయాళ నటుడు, దసరా సినిమా విలన్ షైన్ టామ్ చాకో కుటుంబం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం వారు ప్రయాణిస్తున్న కారు ఓ లారీని ఢీకొట్టింది. తమిళనాడులోని పాలకోట్టాయ్ సమీపంలో ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చాకో తండ్రి అక్కడికక్కడే చనిపోయాడు. చాకో, చాకో తల్లి తీవ్రంగా గాయపడ్డారు.కారు డ్రైవర్, చాకో తమ్ముడికి కూడా గాయాలు అయినట్లు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# సిమ్లా ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ

## ఎలింటి నిర్ణయ తీసుకోలేదన్న విదేశాంగ శాఖ

**ఇస్లామాబాద్,జూన్6(సమయజ్యోతి):**

ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్–పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్–పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వేపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయఅని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్–పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్–పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు– ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

# దళిత బాలికపై సామూహిక అత్యాచారం

## గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం

**పుట్టపర్తి,జూన్ 6(సమయజ్యోతి):**

మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది. అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు– చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

# అయ్యా మోడీ జీ.. ప్రమోషన్ ఇవ్వండి

## కాశ్మీర్ సభలో ఒమర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**శ్రీనగర్,జూన్ 6(సమయజ్యోతి):**

జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని సీఎం ఒమర్ అబ్దుల్లా నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీసమక్షంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చీనాబ్ బ్రిడ్జి, కత్రా–శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఆయనతోపాటు– లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఒమర్ అబ్దుల్లా వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్‌లో అన్ని రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో ప్రధానమంత్రితో తాను వేదిక పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మొదట అనంతనాగ్ రైల్వేస్టేషన్, ఆ తర్వాత బనిహాల్ రైల్వే టన్నెల్ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నట్లు– చెప్పారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని ప్రస్తావిస్తూ ఎల్జీ మనోజ్ సిన్హా జూనియర్ స్థాయి నుంచి ప్రస్తుతం ఉన్నతస్థాయికి ప్రమోట్ అయ్యారని, తాను సీఎం స్థాయి నుంచి కేంద్రపాలిత ప్రాంతానికి సీఎంగా డిమోట్ అయ్యానని చమత్కరించారు. 2014లో కాత్రా రైల్వేస్టేషన్ ప్రారంభ మైనప్పుడు ఇదే నలుగురు వ్యక్తులు హాజరయ్యారని.. రైల్వే సహాయ మంత్రి మనోజ్ సిన్హా జమ్మూకాశ్మీర్ ఎల్జీగా ప్రమోట్ అయితే, తాను ఒక రాష్ట్రం సీఎం నుంచి యూటీకి సీఎంగా డిమోట్ అయ్యానని ఒమర్ అబ్దుల్లా అన్నారు. పరిస్థితులు ఇప్పుడు సాధారణ స్థితికి చేరిన విషయం అందరికీ తెలిసిందేనని, జమ్మూకాశ్మీర్‌కు త్వరలోనే ప్రధానమంత్రి తిరిగి రాష్ట్ర హోదా ఇస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మేఘాలయలో వీడని దంపతలు మిస్టరీ

## నవ వధువు సోనమ్ కోసం ముమ్మర గాలింపు-కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ,జూన్ 6(సమయజ్యోతి):**

మేఘాలయ మర్డర్ కేసు మిస్టరీ వీడడం లేదు. కొత్తగా పెళ్లయి ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయకి హానీమూన్ వెళ్లిన ఇద్దరు కొత్త దంపతుల్ని హత్య, కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. భర్త రాజా రఘువంశీని కిరాతకులు కత్తితో పొడిచి చంపి లోయలో పడేశారు. అతని మృతదేహం డ్రోన్ల సాయంతో కనుగొన్నారు. అయితే, నవ వధువు సోనమ్ రఘువంశీ ఆచూకీ మాత్రం ఇప్పటికీ దొరకడం లేదు. మే 24న ఈ దారుణం చోటుచేసుకోగా ఇంకా సోనమ్ ఆచూకీ దొరక్కపోవడంతో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కి అప్పగించాలని బాధిత కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు. నవ దంపతులు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌కు చెందినవారు. రాజా రఘువంశీ, అతని భార్య సోనమ్ అదృశ్యం కావడానికి ఒక రోజు ముందు షిల్లాంగ్ లోని ఒక హోటల్‌లో దంపతులిద్దరూ నడుస్తూ వెళ్తున్న దృశ్యాలు కొత్తగా బయటపడ్డ సిసి ఫుటేజ్‌లో కనుగొన్నారు. ఈ ఫుటేజ్ ఆధారంగా ఈ కేసులో కుట్ర కోణం కూడా ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మర్డర్ మిస్టరీని దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు- చేసింది మేఘాలయ సర్కార్. మేఘాలయ పోలీసులు దీన్ని హత్య, కిడ్నాప్ కేసుగా నమోదు చేశారు. ఈ జంట అదృశ్యం కావడానికి ముందు హైకింగ్‌కు వెళ్లే సమయంలో సోనమ్ తన ఫ్యామిలీతో మాట్లాడింది. ఇదే ఆమె చేసిన చివరి ఫోన్ కాల్. టూర్ కోసం దంపతులిద్దరూ స్థానికంగా ఒక స్కూటర్‌ను అద్దెకు తీసుకున్నారు. మే 24న తూర్పు ఖాసీ హిల్స్‌లోని సోహ్రారిమ్‌లో ఆ స్కూటర్ పార్క్ చేసి ఉంది. స్కూటర్ దొరికిన ప్రదేశానికి కొంత దూరంలో మే 30వ తేదీన సోమవారం నాడు లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. అక్కడే రాజా ఫోన్, అతన్ని చంపడానికి ఉపయోగించినట్లు- భావిస్తున్న కత్తినీ కనుగొన్నారు. ఇది హత్య కేసని స్పష్టంగా తెలుస్తుందని.. రాజా హత్యకు గురయ్యారని అందులో ఎటువంటి సందేహం లేదని తూర్పు ఖాసీ హిల్స్ ఎస్పీ అన్నారు. మేఘాలయ పోలీసులు హత్య కేసు నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. అయితే, సోనమ్ రఘువంశీ ఆచూకీ ఇప్పటికీ దొరకలేదు. ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తు సంస్థలూ సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నాయి.

# ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు ప్రకటన

## స్టాక్ మార్కెట్లో భారీ ఊపు - గరిష్ట లాభాలను అందుకున్న షేర్లు

**న్యూఢిల్లీ,జూన్ 6(సమయజ్యోతి):**

ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు ప్రకటనతో భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడేని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి తగ్గింపుతో శుక్రవారం భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు- లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు- లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్‌ఇ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం ద్రవ్యోల్బణం తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు-, బంగారు రుణాలకు సంబంధించి లోన్-టు-వాల్యూ నిష్పత్తి పరిమితిని 85శాతానికిపెంచు తామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి. ఆర్బీఐ తాజా నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్ల లిక్విడిటీ-ని ఇంజెక్ట్ చేయడానికి దోహదపడింది. ఆర్బీఐ.. ఈని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు- తగ్గించి 3శాతానికి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి తీసుకువచ్చింది. ఆర్బీఐ తాజా నిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్-టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లో 110 కంటే ఎక్కువ స్టాక్‌లు వాటి 52 వారాల గరిష్ట స్థాయిలను తాకాయి. వీటిలో గోద్రేజ్ ఇండస్ట్రీస్, ముత్తూట్ ఫైనాన్స్, బజాజ్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, మహారాష్ట్ర స్కూటర్స్, ఃఈఃౄ ఇండియా, ఆ÷ఖ స్మాల్ ఫైనాన్స్, ఐఉఎఈ ఆఃఈ, ఐఉఎఈ బ్యాంక్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఁూఎ, ఆర అపోలో, వెల్‌స్పన్ కార్ప్, అబాట్ ఇండియా, అనుపమ్ రసాయన్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, సోలార్ ఇండస్ట్రీస్, లాయిడ్స్ మెటల్స్, మొదలైన స్టాక్స్ ఉన్నాయి.

# యువతా మేలుకో - భవిష్యత్ మార్చుకో !

**సమయజ్యోతి బ్యూరో విజయ్ పాటిల్ (జూన్ 06):**

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు పద్దెనిమిదేళ్ల తర్వాత కప్ గెలిచింది. కోహ్లీపై అభిమానం, కప్పే గెలవలేదన్న సానుభూతి అన్నీ కలసి వచ్చింది. గెలిచింది. ఆ టీమ్ ఆటగాళ్ల సంబరాలు చేసుకున్నారు.కానీ విజయోత్సవ ర్యాలీతో పదకొండు మంది ప్రాణాలు పోయాయి. మూడు లక్షల మంది స్టేడియంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో ఈ తొక్కిసలాట జరిగింది. ఇంత మంది ఎందుకు వచ్చారు ?. అసలు ఐపీఎల్ అనేది ఏంటి? యువతకు ప్రాధాన్యతలు, భద్రత, జాగ్రత్త తెలియడం లేదా ? ఫ్యానిజం బానిసత్వం ఎందుకు ?

### ఫ్యానిజం - జీవితాన్ని నాశనం చేస్తుంది !

ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు .. ఆ దేశానికి వెళ్తే తండోపతండాలుగా ఫ్యాన్స్ రారు. న్యూజిలాండ్‌లోనూ అంతే. అమెరికాలోనూ క్రేజ్ ఉన్న ఆటగాళ్లు రోడ్ పై కనిపించినా పెద్దగా పట్టించుకోరు. అలా అని అక్కడ ఆయా ఆటలకు ఆదరణ లేదని అనుకోవాల్సిన పని లేదు. ప్రతి ఒక్కరూ క్రికెట్ ను ఎంజాయ్ చేస్తారు. కానీ దాన్ని తమ జీవితాలను ప్రభావితం చేసే స్థాయికి తెచ్చుకోరు. ఎవరి కెరీర్ ల విషయంలో వారు బిజీగా ఉంటారు. కానీ మన దేశంలో ఏం జరుగుతోంది ?. యువత ఎవరో ఒకరికి అభిమాన బానిసలుగా మారి .. టైం వేస్ట్ చేస్తున్నారు. ఏ చిన్న పనికి మాలిన సెలబ్రిటీ వస్తున్నారని చెప్పిన తండోపతండాలుగా చూసేందుకు వస్తున్నారు. ఇంత పని లేని వాళ్లు ఉన్నారా అని ఆ సెలబ్రిటీ కూడా ఆశ్చర్యపోవాల్సి వస్తోంది.

### మీ జీవితంలో మీరే హీరో !

ఒక సారి ఎవరో ఏదో సాధించారని అతన్ని చూసేందుకు వెళ్లడం.. లేదా అభిమాన హీరో అని థియేటర్లలో చొక్కాల చింపు కోవడం .. లేదా రాజకీయ పార్టీల ర్యాలీల్లో పాల్గొనేందుకు ఆవేశపడటం వంటివి చేసే ముందు అసలు మన జీవితం ఏమిటి.. మనం చేయాల్సిన పనులు ఏమిటి.. చేస్తున్నదేమిటి అని ఒక్క సారి ఆలోచించుకోవాలి. ఎందుకంటే ఆ హీరో.. క్రికెటర్ లేదా రాజకీయ నాయకుడు..తన డ్యూటీని తాను చేసుకుంటున్నాడు. తన జీవితంలో తాను ఎదిగేందుకు కష్టపడుతున్నాడు. ఆ స్ఫూర్తి మీలో ఎందుకు లేదో తెలుసుకోవాలి. వేరేవాళ్లకు జిందాబాద్‌లు కొట్టాల్సిన దౌర్భాగ్యమైన అవసరం ఎందుకు వచ్చిందో తెలుసుకోవాలి. వాళ్ల విజయాల నుంచి స్ఫూర్తి తెచ్చుకోవాలి కానీ వారి విజయాలకు



సంబరపడిపోయి.. ప్రాణాల మీదకు తెచ్చుకోవడం జీవితం కాదు.

### మీరు ఎందులో తక్కువ ?

వాళ్లు ప్రయత్నించి క్రికెటర్లు అయ్యారు.. సినిమా నటులు అయ్యారు.. రాజకీయ నాయకులు అయ్యారు. మీరు ప్రయత్నిస్తే మీకు ఇష్టమైన రంగంలో మీరు కూడా ముందుకు వెళ్లవచ్చు. వాళ్లకు ఫ్యానిజం..బాసిజం చేసుకుంటూ.. ర్యాలీలకు హాజరై..సోషల్ మీడియాలో గొప్పగా చెప్పుకుంటూ టైం పాస్ చేస్తే..జీవితానికి అర్థం ఏముంటుంది ?. బెంగళూరు జట్టు గెలిచింది.. ఆ టీమ్ లో అందరికీ కోట్లకు కోట్లు వస్తాయి. కానీ విజయోత్సవ ర్యాలీలో చనిపోయిన పదకొండు మంది కుటుంబాలకు ఎవరు దిక్కు ?. గాయపడి ఇక పని చేయలేక నిత్య నిరకం అనుభవించేవారి కుటుంబాలకు ఎవరు సాయం చేస్తారు ?. అలాంటి పరిస్థితుల్లో మీరుంటే అని ఆలోచించండి.ఎవరో విజయాలను సెలబ్రేట్ చేసుకోవడం ఆపండి.. మీ జీవితాలను మీరు మార్చుకునే ప్రయత్నం చేయండి. అప్పుడే యువత బాగుపడుతుంది.. యువత బాగుపడితే ఆటోమేటిక్‌గా దేశం బాగుపడుతుంది. కావాల్సింది ఇదే !

# భూములను పేదలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి

# సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ సమయజ్యోతి**

స్వతహాగా భూస్వామ్య కుటుంబంలో జన్మించి, నిరంతరం పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పని చేస్తూ కుటుంబంలో తన వాటాకు వచ్చిన భూములను పేదలకు పంచిన గొప్ప మహోన్నతమైన నాయకుడు చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చందర్ రాజేశ్వరరావు 111వ జయంతి ని పురస్కరించుకొని రాజేశ్వరరావు చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 1914 జూన్ 6న ఆనాటి మద్రాస్ రాష్ట్రంలో నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లాలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు తన చిన్నతనం నుండే పేద ప్రజలు పడుతున్న బాధలను గుర్తించి వారి శ్రేయస్సుకోసం పనిచేయాలని గొప్ప సంకల్పంతో ఆనాడు ఆంధ్ర మహాసభ కు నాయకత్వం వహించారని, హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం నవాబు పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మద్దతుగా నిలిచాడని, భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి దేశవ్యాప్తంగా పర్యటించి పార్టీ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంతా ధారబోసి, 28 సంవత్సరాలు సిపిఐ జాతీయ ప్రధాన



కార్యదర్శిగా పనిచేసారని, ప్రజలకు ఎక్కడ ఏ ఆపద వచ్చినా ఏ విపత్కరమైన పరిస్థితులు ఎదురైనా ప్రజలకు తోడ్పాటునందించేందుకు, వారికి అండగా నిలిచేందుకు సీపీఐలో ఉన్న చురుకైన కామ్రేడ్స్ ను ఎంపిక చేసి జన సేవాదళ్ ను స్థాపించారని, ఎంతో నీతి,నిజాయితీతో, క్రమ శిక్షణతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన ఉన్నత విలువలు గల వ్యక్తి రాజేశ్వరరావు అని, పార్టీ కార్యాలయాల్లోనే ఆయన జీవించి సామాన్య కార్యకర్తల లాగా అందరితో కలిసి మెలిసి ఉన్నారని, కుటుంబంలో తనకు వాటాగా వచ్చిన వందల,వేల ఎకరాల భూములను పేదలకు పంచి వారిని ఆదుకున్న మహోన్నతమైన వ్యక్తి అని అలాంటి మహనీయుని ఆశయాలను లక్షయాలను నెరవేర్చిన నాడే ఆ మహనీయునికి ఘన నివాళి

# నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా

**హైదరాబాద్,జూన్6(సమయజ్యోతి):**

హైదరాబాద్ నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలను కూల్చివేత లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాలాలను ఆక్రమించిన వారిని వదలబోమన్నారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు- తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రసూల్‌పురా నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ తెలిపారు.

# శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా గణపతి రూపం

## ఖైరతాబాద్ మహాగణపతి ఎత్తు 69 అడుగుల

## నిర్జల ఏకాదశి పురస్కరించుకున్న కర్రపూజ

**హైదరాబాద్,జూన్6(సమయజ్యోతి):**

హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు ఈ ఏడాది శంకుస్థాపనగా కర్ర పూజ ఘనంగా నిర్వహించారు. నిర్జల ఏకాదశి సందర్భంగా శుక్రవారం సంప్రదాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ మహాగణపతి భక్తులకు 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. ఈసారి గణపతి రూపాన్ని శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా రూపొందిస్తున్నారు. మహాగణపతికి కుడి వైపు శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి దర్శనమిస్తే, ఎడమవైపు లలిత త్రిపురసుందరి మరియు శ్రీ గజ్జలమ్మ దేవి కూడా కొలువై ఉంటారు. ఉత్సవ సమితి సభ్యులు ఈ ఏడాది గణపతి రూపాన్ని అధికారికంగా విడుదల చేశారు. భక్తులకు విశేషంగా ఆకర్షించే విధంగా రూపొందిస్తున్న ఈ గణేశ్ విగ్రహం నిర్మాణం త్వరలో ప్రారంభమవనుంది. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు ఉత్సవ కమిటీలు సిద్ధంగా ఉన్నాయి.కార్యక్రమానికి ఖైరతాబాద్ మహాగణపతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమాన్ని శ్రీగణేష్ ఉత్సవ కమిటీ- ఖైరతాబాద్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కర్ర పూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. రెండు ఉత్సవ కమిటీల అధ్యక్షుడిగా దానం నాగేందర్ నేతృత్వంలో కర్ర పూజ జయప్రదంగా ముగిసింది.

# కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు ఊరట

## ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

**బెంగళూరు,జూన్ 6(సమయజ్యోతి):**

బెంగళూరు తొక్కిసలాటకు సంబంధించి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం, ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్‌ఏ ఎంటర్-టైన్‌మెంట్‌తో పాటు- కేఎస్‌సీఏపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కేఎస్‌సీఏ న్యాయస్థానాన్ని ఆశ్రయించా.. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ ఇచ్చింది.ఐపీఎల్ 2025 ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు- విజయోత్సవ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటతో తమకు ఎలాంటి సంబంధం లేదని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం, ఆర్సీబీ యాజమాన్యం, ఈవెంట్ నిర్వాహకుల తీరు వల్లే కొనసాగిందన్నారు. అభిమానులను కట్టడి చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు.. వారు చేసిన పొరపాటుకు కేఎస్‌సీఏపై కేసులు పెట్టడం తగదని విమర్శించింది. దీనిపై కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీతో తమకు ఎలాంటి సంబంధం లేదని కేఎస్‌సీఏ వెల్లడించింది. ప్లేయర్స్ ను సత్కరించాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది.. అది కూడా ఎం చిన్నస్వామి స్టేడియంలో జరగలేదు.. విధాన సౌధ దగ్గర కొనసాగదింది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ- సీఎంతో పాటు- కేబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు సైతం పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అధికారులు పర్మిషన్ ఇచ్చారు.. ఇందులో కేఎస్‌సీఏ జోక్యం కొంచెం కూడా లేదన్నారు. కేవలం వేదికను రెండ్ కు ఇవ్వడం, క్రికెట్ సంబంధిత వ్యవహారాల వరకే ఆసోసియేషన్ బాధ్యత తీసుకుంటుందని కేఎస్‌సీఏ పేర్కొనింది.

# జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

## కెనడా ప్రధాని మార్క్ కార్నే మోడీకి ఫోన్

## కలసి పనిచేద్దామని ఇరు దేశాల నేతలనిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 6(సమయజ్యోతి):**

జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జీ7 సదస్సు జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. భారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఇటీవలి వరకు ఆహ్వానం అందలేదు. అయితే హాజరు కావడం లేదని పిఎంవో తెలిపింది. తాజా ఆహ్వానంతో ప్రధాని వెళతారా లేదా అన్నది తెలియాల్సిఉంది.

# బెంగళూరు తొక్కిసలాటలో మరో వికెట్ డౌన్

## సిఎం రాజకీయకార్యదర్శి గోవిందరాజన్‌కు ఉద్వాసన

**బెంగళూరు,జూన్6(సమయజ్యోతి):**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కె.గోవిందరాజ్‌ను ఆ పదవి నుంచి తొలగించారు. ఆయన నియమాకాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చినట్టు- ఒక అధికారిక ప్రకటన తెలిపింది. ఆర్‌సీబీ ఐపీఎల్ టీ-మ్ విజయోత్సవం సందర్భంగా బెంగళూరులోని స్టేడియంలో ఈనెల 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది దుర్మరణ పాలయ్యాయి. ఈ నేపథ్యంలో గోవిందరాజ్‌కు ఉద్వాసన చెప్పినట్టు- తెలుస్తోంది. అయితే ఆయనను తొలగించడానికి కారణం ఏమిటనేది అధికారిక ప్రకటనలో వెల్లడించలేదు. ఆర్‌సీబీ ఐపీఎల్ టీమ్ విజయోత్సవాన్ని విభేదిస్తూ తాను సీఎంకు సలహా ఇచ్చానని గోవిందరాజ్ పేర్కొన్నట్టు- ఒక కథనం వచ్చింది. అయితే తన మాటలను వక్రీకరించారని, ఈ అంశంపై తాను ఎప్పుడూ ముఖ్యమంత్రికి సలహా ఇవ్వలేదని గోవిందరాజ్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రికి సలహా ఇవ్వడానికి నేనెవర్ని? అని ఆయన ప్రశ్నించారు. విషాదంతంగా మారిని ఫెలిసిటేషన్ ఈవెంట్ ఎ÷-లానింగ్, నిర్ణయం విషయంలో తనకెలాంటి ప్రమేయం లేదన్నారు. క్రికెట్‌కు సంబంధించిన విషయంలో తాను ఎలాంటి బ్రీఫింగ్ ఇవ్వలేదని, నిజానికి తాను కర్ణాటక ఒలంపిక్ అసోసియేషన్‌కు హెడ్‌గా ఉన్నానని చెప్పారు. ఆ కారణంగా క్రికెట్ సెలబ్రేషన్‌పై తాను సలహాలివ్వడం సరికాదన్నారు. కాగా, తొక్కిసలాట ఘటన అనంతరం బెంగళూరు సిటీ- పోలీస్ కమిషనర్ బి.దయానంద సహా పలువురు ఐపీఎస్ అధికారులను కర్ణాటక పోలీసులు సస్పెండ్ చేశారు. సిటీ- కొత్త పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీమంత్ కుమార్ సింగ్ శుక్రవారంనాడు బాధ్యతలు చేపట్టారు.

# 'బడిబాట'ను విజయవంతం చేయాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి**

**తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి**

**పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి**

బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు.





అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టర్ ను అభినందించిన మంత్రి సీతక్క

**కరీంనగర్ సమయజ్యోతి**

కరీంనగర్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభ మంచి కార్యక్రమమని, మహిళా సమస్యల పరిష్కార వేదికగా ఉన్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని పంచాయతీరాజ్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అన్నారు.మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై హైదరాబాద్లోని రాజేంద్రనగర్ లో గల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈనెల 4, 5న "మేధో మథన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు సంబంధించిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించగా కరీంనగర్ జిల్లాలో అమలు చేస్తున్న "శుక్రవారం సభ" గురించి కరీంనగర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, వివిధ సామాజిక సమస్యల పరిష్కారానికి ఈ సభ ఏ విధంగా ఉపకరిస్తుందో తెలియజేశారు. "మేధో మథన సదస్సు"కు హాజరైన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ శుక్రవారం సభ ప్రజెంటేషన్ ను తిలకించి అభినందించారు. శుక్రవారం సభను అన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తే మంచి ఫలితాలొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం సభ విధివిధానాలను, రాష్ట్రంలో అమలు చేసేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయిని కలెక్టరేట్లో శుక్రవారం సత్కరించారు.



# ఈనెల 14 న జాతీయ లోక్ అదాలత్: జడ్జి వెంకటేశ్

**కరీంనగర్ లీగల్ సమయజ్యోతి**




కేంద్ర,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వెంకటేష్ తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్లో శుక్రవారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 22 వేలకు పైగా కేసులు కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నాయని వాటిలో లోక్ అదాల లలో రాజీ చేయదగిన 3937 కేసులను గుర్తించి వాటిలోని 3129 కేసులలో కక్షిదారులకు నోటీసుల జారీ చేసినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్లో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, బ్యాంక్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులు కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారు.

ఈ లోక్ అదాలత్ లో రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే అప్పీలు ఉండదని సమయం, డబ్బు వృధా కాకుం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజమార్గంగా ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన క్యామ

**సమయజ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 06**

యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంట్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, యాచారం లోని డి.ఎస్.ఆర్ గార్డెన్ లో జరిగిన కొత్తపల్లి వాస్తవ్యులు కాలే రామచంద్రి కుర్మ,కుమార్తె సుప్రియ - రాజేష్ కురుమ ల వివాహ కార్యక్రమం,మంచాల లోని దండేటికర్ షార్పంజి గార్డెన్ లో జరిగిన లింగంపల్లి వాస్తవ్యులు కసరమోని రాములు యాదవ్ కుమార్తె వర్షిణి - వినోద్ యాదవ్ ల వివాహ కార్యక్రమంలో ఉప్పరిగూడ ఎక్స్ రోడ్ లోని ఏ.సీ.ఆర్ గార్డెన్ లో జరిగిన ఆరుట్ల వాస్తవ్యులు చిందం అంజయ్య కురుమ కుమార్తె సౌందర్య - హరీష్ ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఆర్థిక సహాయం అందజేత

**సమయజ్యోతి మోత్కూరు జూన్ 06**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన పంగ నరసమ్మ అనారోగ్యంతో మరణించినందున బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోక బిక్షం నరసమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్నెబోయిన వీరస్వామి, గన్నెబోయిన నరసింహ, భూపతి బుచ్చిరాములు, అంబటి బిక్షం, అంబటి చంద్రయ్య, మృతురాలి కుటుంబ సభ్యులు పంగ యాదయ్య, పంగ లక్ష్మయ్య, పంగ వెంకన్న, పంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదంలో ఘర్షణ

**చండూరు జూన్ 6 (సమయజ్యోతి):**



గట్టుపల్ మండలం నామపురం గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు లేఔట్ లో దాదాపు 10 నుండి 15 మంది ఇల్లు నిర్మించుకున్నారు. కానీ భీమనపల్లి మారయ్య మరియు భీమనపల్లి ధర్మయ్య అనే వ్యక్తులు ఇద్దరు గ్రామ ఖండం రెండు గుంటల భూమిని అమ్ముకొని మరియు గతంలో వెంచర్ చేసిన వ్యక్తి నుండి కొన్ని డబ్బులు ఇచ్చి భూమి పట్టా చేయించుకుని ఆ వెంచర్ చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేశాడు.అతడే ధర్మ సమాజ్ పార్టీ నేతలతో కలిసి గురువారం గట్టుప్పల్ మండల ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించినాడు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచరకుంట్ల సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద అన్నుచితమైన వ్యాఖ్యలు చేశారు.ధర్మ సమాజ పార్టీ నాయకులకు మేము ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాము మా నామాపురం గ్రామానికి వచ్చి నిజము ఏంది, అబద్ధం ఏందీ తెలుసుకొని మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నాం . ఎమ్మార్వో, సర్వేయర్ అందరు కూడా భూమిని పరిశీలించి రిపోర్ట్ ఇచ్చిన తర్వాత కూడా ఎంఆర్ఓ ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్, కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామనడం వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాం .మా పార్టీ నాయకుల మీద మా మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు ఇక్కడ ఇల్లు నిర్మించిన మేమందరం కూడా దళితులమే మేము న్యాయపరంగా పోరాటం చేస్తాం. ఈ కార్యక్రమంలో భీమనపల్లి రాములు మాజీ ఎంపిటిసి,భీమనపల్లి నరేష్ తాజా మాజీ సర్పంచ్,భీమనపల్లి శంకర్, భీమనపల్లి రాములు. తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండగ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**జగిత్యాల క్రైం న్యూస్ 6 జూన్ (సమయజ్యోతి ):**



రేపు జరగబోయే బక్రీద్ పండగ పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతాపరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో ,మసీదులు, మార్కెట్ ప్రాంతాలు,టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్. ఐ కిరణ్ కుమార్, మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**- ఎంఈఓ శ్రీ శ్రీనివాస రెడ్డి**

**పెద్ద కొత్తపల్లి,జూన్ 6,సమయజ్యోతి**

బడిబాట కార్యక్రమం బడిబాట మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా పెద్ద కొత్తపల్లిగ్రామ పంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శిగారి సమక్షంలో గ్రామ సభ ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమం లో వారుమాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు అదేవిధంగా ఎంఈఓ శ్రీ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులు నాణ్యమైన విద్యను అందిస్తాయని ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, ఐపీఎఫ్ ఐ సి టి డిజిటల్ బోర్డ్ ద్వారా డిజిటల్ టీవీ ద్వారా విద్యా బోధన చేయబడును అని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు యువకులు స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు సభ్యులు అందరూ కలిసి ఎన్రోల్మెంట్ చేస్తామని చర్చించడం జరిగింది ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగశేసి. ఉపాధ్యాయ బృందం. వెంకటస్వామి గౌడ్, అంగన్వాడి కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.



# చీనాబ్ బ్రిడ్జితో కాశ్మీర్‌లో కొత్త శకం

## ప్రధాని మోడీని అభినందించిన చంద్రబాబు

**అమరావతి,జూన్ 6(సమయజ్యోతి):**



ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్త రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రధానికి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రధాని నాయకత్వంలో కొత్త దశ మొదలైందని.. చీనాబ్ రైలు వంతెన ప్రపంచంలోనే ఎత్తైనదంటూ ముఖ్యమంత్రి కొనియాడారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధిలో నూతన అధ్యాయం, ప్రధాని మోడీ నాయకత్వం లో కొత్త దశ మొదలైంది. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్మించబడిన అద్భుత నిర్మాణ శైలికి నిదర్శనంగా ఈ కట్టడం నిలుస్తుంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెన.. చీనాబ్ రైలు వంతెన. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు ఆర్చ్ వంతెనగా గుర్తింపు. భారతదేశంలోనే తొలి కేబుల్-స్టేయిడ్ రైలు వంతెన. అంజి బ్రిడ్జ్ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ స్టేయిడ్ రైలు వంతెనగా నిలుస్తుంది. ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఏ కాలాని-కై-నా అనుకూలమైన రవాణా వ్యవస్థతో వందే భారత్ రైలు.. మాతా వైష్ణవి దేవి కట్రా - శ్రీనగర్ మధ్య నడవనుంది. ఈ నిర్మాణాలు దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

## శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్-విజయవాడలో కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**అమరావతి,జూన్ 6(సమయజ్యోతి):**

ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం విడతలో 9 గంటల వరకు అభ్యర్థులను అనుమతించారు. 9.30 నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ ఉండనుంది. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏపీలో 137, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. మధ్యాహ్నం విడతలో 2 గంటలకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమచారు. 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మరోవైపు డీఎస్సీ అభ్యర్థులందరికీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో విద్యార్థులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు నగరంలో దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు- చేసినట్లు తెలిపారు. కంప్యూటర్



ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్కటాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవడం జరిగిందని.. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# అధికారంలో ఉండగా అన్నీ వెన్నుపోట్లే

## ఇప్పుడు వెన్నుపోటు అంటూ రాజకీయాలా

## వైఎస్ జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**నంద్యాల,జూన్ 6(సమయజ్యోతి):**

వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు... మద్య నిషేధం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అంటూ..వైసీపీ పై ఎమ్మెల్యే భూమా అఖిల ఫైర్ అయ్యారు.. వైసీపీ వెన్నుపోటు దినంతో ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సొంత సోదరికి వెన్నుపోటు పొడిచారు.. సొంత చెల్లిని, తల్లిని బయటికి గెంటేసి జగన్ వారికి వెన్నుపోటు పొడిచారు.. రైతులకు, రాష్ట్రానికి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీ నాయకులే.. వైసీపీ వెన్నుపోటు పొడిచిందనే ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారు.. రఘురామ కృష్ణంరాజును అత్యంత దారుణంగా కొట్టి హింసించి కనీసం మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం కూడా సహకరించలేదు.. అమర్నాథ్ గౌడ్ అనే బాబును అత్యంత దారుణంగా పెట్రోల్ పోసి అంటించి చంపినప్పుడు ఏం చేసింది వైసీపి అని ఆమె ప్రశ్నించారు.
ఏ రోజు అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో జీతం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే భూమా అఖిల ఆరోపించారు.. వైసీపీ నేతలు నేరాలకు కూడా కులాలు మతాలు తీసుకొస్తున్నారని... ఎంతోమంది ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా పరామర్శించని జగన్ గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్లారని విమర్శించారు.. వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ గంజాయి పట్టు- కున్న ఒక్క మాట కూడా జగన్ మాట్లాడలేదన్నారు. రెడ్ బుక్కును తలుచుకొని జగన్, వైసీపీ నేతలు భయపడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు..



తాము ఇంకా బతికున్నాము అని తెలియజేయడానికే వైసీపీ నాయకులు వెన్నుపోటు- దినం ర్యాలీని చేపట్టారా? అని ప్రశ్నించారు.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం

## సబ్సిడీపై విత్తనాల సరఫరా

**గుంటూరు,జూన్6(సమయజ్యోతి:**

ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ ప్రక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

# ఇకనుంచి ఏటా డిఎస్సీ నిర్వహణ : లోకేశ్

**అమరావతి,జూన్ 6(సమయజ్యోతి):**

ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇకనుంచిఏటా డిఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. శుక్రవారం నుంచి మొదలైన డిఎస్సీ సందర్భంగా ఆయన మాట్లాడారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి టీ-చర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల పక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లు-గా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు- వెల్లడించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

## ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు

## త్వరగా అటవీ,పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం

## ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి,జూన్ 6(సమయజ్యోతి):**

త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ- విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

# బాల కార్మికులను గుర్తించాలి

## అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి

## పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**విజయవాడ,జూన్ 6(సమయజ్యోతి):**

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ- సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు- గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ సి. హెచ్.ఆశారాణి, ఐసిడియస్ పిడి డి. శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళామండలి డా. వి.కీర్తి, సి ఆర్ ఏ ఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.



# ఆత్మహత్య చేసుకున్న వైకాపా నాయకుడు

## కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన జగన్

## కుటుంబానికి అండగా ఉంటానని హామీ

**అమరావతి,జూన్ 6(సమయజ్యోతి):**

ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# సమయపాలన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )


**తిరుమల,జూన్6(సమయజ్యోతి):**

భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికులు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయపానల మన ప్రణాళికలో భాగం కావాలి.

# విజయంతో అన్నీ విప్పేసిన టాప్ బ్యూటీ.. !!



దాదాపు 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025) ట్రోఫీని కైవసం చేసుకుంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించి తమ చిరకాల కోరికను నెరవేర్చుకుంది. ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బెంగళూరు జట్టు అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సంబరాల్లో భాగంగా బెంగళూరులో జరిగిన విజయోత్సవాల్లో తొక్కిసలాట చోసుకుని 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 60 మంది వరకు గాయపడ్డారు. ఈ వ్యవహారం ప్రస్తుతం క్రికెట్, రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. తొక్కిసలాటకు బాధ్యులను చేస్తూ సీటీ పోలీస్ కమీషనర్‌తో పాటు కొందరు ఉన్నతాధికారులను కర్ణాటక ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధులు, ఆర్సీబీ ప్రతినిధులను అరెస్ట్ చేయాల్సిందిగా అధికారులను సీఎం సిద్ధరామయ్య ఆదేశించారు. ఈ వ్యవహారంపై కర్ణాటకలో విపక్షాలు ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. ఆర్సీబీ ఏదో ప్రపంచకప్ గెలిచి స్వదేశానికి వచ్చినట్లుగా సన్మానాలు, సత్కారాలు, విజయోత్సవాలు ఎందుకు చేశారని నెటిజన్లు మండిపడుతున్నారు క్రికెట్‌కు ఉన్న పాపులారిటీ దృష్ట్యా దేశంలో మెగా టోర్నీలు జరిగినప్పుడు సోషల్ మీడియా సెలబ్రెటీలు, కొందరు హీరోయిన్లు తాము బీచ్‌లో అర్ధనగ్నంగా తిరుగుతామని, టాప్ విప్పేస్తామని సవాళ్లు విసురుతుంటారు. ఐపీఎల్ విషయంలోనూ ఇలాంటి వారు కొందరు తయారయ్యారు. కొద్దిరోజుల క్రితం కేరళకు చెందిన అంకిత అనే ఓ సోషల్ మీడియా సెలబ్రెటీ కూడా ఇదే రకమైన ఛాలెంజ్ చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అభిమాని అయిన అంకిత ఫైనల్లో తన ఫేవరెట్ జట్టు గెలవడంతో సంబరాలు జరుపుకుంది. సవాల్ మేరకు తన ఛాతి, నడుము భాగం కనిపించేలా బ్రాతో ఉన్న ఫోటో తీసి దానిని సోషల్ మీడియాలో పెట్టింది అంకిత. అయితే అసలు ఫోటో కాదని, నకిలీది అంటూ నెటిజన్లు ట్రోలింగ్‌కు దిగడంతో అంకిత స్వయంగా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. కొందరు గతంలో ఉన్న విభేదాలతో తనను టార్గెట్ చేశారని మండిపడింది. నా అభిమాన జట్టు గెలిస్తే ఏం చేస్తానని చెప్పానో ఆ మాటను నిలబెట్టుకున్నానని అంకిత క్లారిటీ ఇచ్చింది. అచ్చం ఇదే తరహాలో ట్రోలింగ్ బారినపడింది మరో సోషల్ మీడియా స్టార్. కాశ్మీర్‌కు చెందిన కృతిక సోనీ అలియాస్ శివానీ కాశ్మీరీ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ పాపులర్ అయ్యింది. సోషల్ మీడియా ఖాతాలో ఈమెకు బాగా ఫాలోవర్స్ ఉన్నారు.




## రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

### యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్

టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం.అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు టెస్టుల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## చాహల్ గురించి ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్



2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు ఆర్సీబీ వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ మహ్వాష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వాష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది.. ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.' మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.

## తొక్కిసలాటపై సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే!!

ఐపీఎల్ 2025 ట్రోఫీ అందుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆనందమే లేకుండాపోయింది. ట్రోఫీ అందుకున్న అనంతరం బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద సంబరాల్లో జరిగిన తీవ్ర విషాదంతో సర్వత్రా ఆర్సీబీ జట్టుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట జరుగుతుందన్న సమాచారం ఉన్నా కూడా అలాగే సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు ఉండడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో వారిని.. వీరిని కాకుండా ఏకంగా విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే మొదలైంది. కోహ్లీని అరెస్ట్ చేయాలంటూ వేలల్లో హ్యాష్‌ట్యాగ్ ఉద్యమం నడుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. విజయోత్సవ యాత్ర బుధవారం ఆర్సీబీ యాజమాన్యం చేపట్టింది. విధానసౌథ, చిన్నస్వామి స్టేడియంలో రాజకీయ ప్రముఖులతోపాటు ఆర్సీబీ జట్టు ఆటగాళ్లు కూడా హాజరయ్యారు. అయితే స్టేడియం వద్ద లక్షలాది సంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. యావత్ క్రీడా ప్రపంచంతోపాటు భారతదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంఘటనలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు తీవ్ర అలసత్వం ప్రదర్శించి ప్రమాద తీవ్రత పెరగడానికి కారణమయ్యారని తెలుస్తోంది.ఈ వ్యవహారంలో ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో ఆర్సీబీ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వస్తోంది. అరెస్ట్ కోహ్లీ అనే నినాదం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాధ్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రెండ్ చేస్తున్నారు. తొక్కిసలాట సమయంలో విరాట్ కోహ్లీ వ్యవహరించిన తీరు.. ఘటన జరిగి రెండు రోజులైనా కోహ్లీ నుంచి.. ఆర్సీబీ యాజమాన్యం నుంచి సరైన ప్రకటన రాకపోవడంతో విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ మొదలైంది.



### టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ



టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ సడెన్?గా టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించడం క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. రోహిత్ టెస్టులకు గుడ్? బై చెప్పడం తన ఫ్యాన్స్?కు అస్సలు నచ్చలేదు. అయితే ఈ నిర్ణయం అభిమానులనే కాదు, హిట్?మ్యాన్ తండ్రిని కూడా బాధ పెట్టింది. తన తండ్రికి వన్డే, టీ20 ఫార్మాట్ కంటే టెస్టు క్రికెటే ఎంతో ఆసక్తి అంట. ఈ విషయాన్ని రోహిత్ తాజాగా చెప్పాడు. అందుకే ఈ రిటైర్మెంట్?తో తన తండ్రి నిరాశ పడినట్లు తెలిపాడు.'మా నాన్న ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పని చేసేవారు. మా కెరీర్? కోసం ఆయన అనేక త్యాగాలు చేశారు. ఆయనకు టెస్టు క్రికెట్ అంటే చాలా ఇష్టం. నేను వన్డేలో 264 పరుగులు చేసినా, మా నాన్న పెద్దగా ప్రశంసించలేదు. అది నాకు ఇప్పటికీ గుర్తుంది. కానీ టెస్టు క్రికెట్‌లో 30, 40, 50, 60 పరుగులు చేసిన సందర్భాల్లో ఆ ఇన్నింగ్స్? గురించి నాతో కచ్చితంగా మాట్లాడేవారు. ఆయన టెస్టు ఫార్మాట్?పై ప్రేమ ఉందనేందుకు ఇదే నిదర్శనం. అందుకే నేను టెస్టు రిటైర్మెంట్ అనౌన్స్ చేయడం ఆయనకు నచ్చలేదు. కానీ తర్వాత ఆయన నా నిర్ణయాన్ని అంగీకరించారు' అని రోహిత్ శర్మ ముంబయిలో పాల్గొన్న ఈవెంట్?లో వివరించాడు. కాగా, 2014లో శ్రీలంకపై వన్డే మ్యాచ్?లో రోహిత్ 264 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. కాగా, రోహిత్ గతనెల 07న టెస్టుల నుంచి తప్పుకుంటున్నట్లు అకస్మాత్తుగా ప్రకటన చేశాడు. ఈనెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తాడని భావించిన క్రమంలో రోహిత్ నిర్ణయం అందర్నీ షాక్?కు గురి చేసింది. 2013లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన హిట్?మ్యాన్ 12ఏళ్లు టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు.సుదీర్ఘ టెస్టు కెరీర్?లో భారత్ తరఫున రోహిత్ 67 మ్యాచ్?లు ఆడాడు. అందులో 40.58 సగటున 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88 సిక్స్?లు బాదాడు. గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాపై చివరి టెస్టు ఆడాడు. 2024లోనే టీ20లకు కూడా రిటైర్మెంట్ ఇచ్చేసిన రోహిత్ ఇకపై వన్డేల్లోనే కనిపించనున్నాడు.

## రిటైర్మెంట్‌తో మా నాన్న నిరాశ పడ్డాడు





# వైవాహిక బంధంలోకి నటుడు అఖిల్

## 8న అన్నపూర్ణలో వివాహ విందు


తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకుముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.

### హరిహర వీరమల్లు

# మరోమారు వాయిదా

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. అనుకున్నట్‌ఉలగానే వాయిదా పడింది. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ మరోఆరు అధికారికంగా ప్రకటించింది. అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. సోషల్‌మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# అమితాబ సినిమాలే మన హీరోలను నిలబెట్టాయ్

## ఆనాటి తెలుగు రీమేక్‌లపై ఆర్జీవీ సంచలన కామెంట్స్

ఆర్జీవీ ఎప్పటికప్పుడు ఏదో ఒక సంచలన కామెంట్స్ చేస్తూనే ఉంటారు. అది ఎంత పెద్ద వివాదం అయినా ఆయన పెద్దగా పట్టించుకోరు. మరోసారి అలాంటి కామెంట్స్ చేశారు. తాజాగా ఆయన ఓ పాడ్ కాస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఇందులో మాట్లాడుతూ.. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీ పడిపోయింది. మన సినిమాలను వాళ్లు కాపీ కొడుతున్నారు. కానీ ఒకప్పుడు బిగ్ బీ సినిమాలే మన సౌత్‌కు స్ఫూర్తిగా ఉండేవి. అమితాబ్ బచ్చన్ సినిమాలను మన వాళ్లు కాపీ కొట్టేవారు. అప్పట్లో చిరంజీవి, రజినీకాంత్, ఎన్టీరామారావు, ఏఎన్నార్ బిగ్ బీ సినిమాలను రీమేక్ చేసేవాళ్లు. అలా చేయడం వల్లే ఇక్కడ హిట్లు కొట్టి స్టార్ హీరోలు అయ్యారు. బిగ్ బీ వల్లే మన వాళ్లు ఇక్కడ అభిమానులకు దేవుళ్లు అయ్యారు. కానీ 1990లో అమితాబ్ కొంత బ్రేక్ తీసుకోవడం వల్ల మనవాళ్లు అదే మాస్ సినిమాలు తీస్తూ వచ్చారు. చాలా వరకు బిగ్ బీ వల్లే మన సౌత్ లో సినిమా ఇండస్ట్రీక్రి ఆదరణ పెరిగింది. కానీ ఆ విషయాన్ని ఎవరూ ఒప్పుకోరు. ఇప్పుడు బాలీవుడ్ చాలా పడిపోయింది. మన సినిమాలు అక్కడ రీమేక్ అవుతూ మంచి హిట్ కొడుతున్నాయి. పరిస్థితి ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక్కోసారి ఒక్కో ఇండస్ట్రీ టైమ్ నడుస్తుందని వ్యాఖ్యానించాడు. జంజీర్ మొదలు ముఖద్దర్ కా సికిందర్ వరకు అనేక సినిమాలు తెలుగులో రీమేక్ చేశారు.



# రామాయణ్ కోసం కష్టపడుతున్న రణ్‌బీర్



యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'రామాయణ్' కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దంగల్ దర్శకుడు నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం రణబీర్ ఇప్పటికే చాలా కష్టపడుతున్నట్లు– తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో రణ్‌బీర్ రాముడి పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. దీనికోసం రణ్‌బీర్ క్లీన్ షేవ్‌తో దర్శనమిచ్చాడు. సంజయ్ లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' సినిమా కోసం మీసాలతో కనిపించిన రణ్‌బీర్ తాజాగా రామాయణ్ కోసం క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో సౌత్ స్టార్ యష్ రావణుడుగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నట్లు– సమాచారం. ప్రస్తుతం ముంబైలోని ఫిలింసిటీలో 'రామాయణ్' కీలక సన్నివేశాల షూటింగ్ జరుగుతున్నట్లు– తెలుస్తుంది. ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు– చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో సన్నీ డియోల్ హనుమాన్‌గా, లారా దత్తా –కై–కేయిగా, అరుణ్ గోవిల్ దశరథుడిగా కనిపించనున్నట్లు– వార్తలు వస్తున్నాయి. అలాగే, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనున్నట్లు– సమాచారం.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685